GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : ఆదివారం- డిసెంబర్ 24-2023 పేజీలు : 3

యునైటెడ్ ఇండియా ఇంశ్యూరెన్స్ కంపనీ లిమిటెడ్
UNITED INDIA INSURANCE COMPANY LTD.
A Govt. of India Undertaking | भारत सरकार का उपक्रम
Regd. Office : No:24, Whites Road, Chennai- 600 014. Head Office : Nalanda, No: 19, 4th Lane, Uthamar Gandhi Salai, Nungambakkam High Road, Chennai- 600 034

Invites online application for the post of Assistants

United India Insurance Company Ltd., is a leading Public Sector General Insurance Company wholly owned by Government of India with a gross premium of about Rs.17,644 crores. The company with around 85 years of commendable service in the non-life insurance industry requires **ASSISTANTS** for its offices across the country.

Total number of posts: 300 (provisional) Age as on 30.09.2023: i) Minimum Age: 21 Years ii) Maximum Age: 30 Years

Educational Qualifications (as on 30.09.2023): Graduate from a recognized University and knowledge of reading, writing and speaking of regional language of the State of Recruitment is essential.

Gross Emoluments in Metros: ₹37,000/- p.m. approx.

Mode of application : Online between **16.12.2023** and **06.01.2024** (both days inclusive). No other means / mode of application will be accepted. **For detailed advertisement & On-line application please refer recruitment section of our website www.uiic.co.in** This notice is for information only. The decision of the company shall be final and binding in all matters.

Place : Chennai
Date : 14.12.2023
CORPORATE HRM

CRAYONS/DEC-23

IRDAI Regn. No. 545 | CIN : U93090TN1938GOI000108 | www.uiic.co.in

దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప మేధావి పీవీ

- **సీఎం రేవంత్ రెడ్డి**

టీ మీడియా, డిసెంబర్ 23, హైదరాబాద్ :

దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప మేధావి పీవీ నరసింహారావు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పీవీ వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీవీ ఘాట్ వద్ద రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పరిపాలనలో సమూల మార్పులు తెచ్చి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి పీవీ అని కొనియాడారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రశ్నార్థకంగా మారినప్పుడు సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు.

బంగారాన్ని కుదవ పెట్టి అప్పులు తేవడంపై ఆయన ఒకే మాట చెప్పారు. తెలివైన వాడు సగం ఆస్తిని కుదవపెట్టి అయినా సరే మిగతా ఆస్తిని కాపాడుకుంటారని ఆయన చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. భూమిని పేదవాడికి అందుబాటులోకి తీసుకొచ్చిన వ్యక్తి పీవీ అని సీఎం పేర్కొన్నారు. పేదలకు భూములు పంచడానికి పీవీ బలమైన పునాదులు వేశారు. పీవీ మన మధ్య లేకపోయినా వారి సంస్కరణలు సదా ఆచరణీయం. పీవీ ఘాట్, జైపాల్ రెడ్డి ఘాట్‌లను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. వీరిద్దరూ తెలంగాణకు లంకె బిందెల్లాంటి వారు. పీవీ కీర్తిని పెంచేలా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుంది అని రేవంత్ అన్నారు.

చంద్రబాబు ముందస్తు బెయిల్ పై తీర్పు రిజర్వ్

టీ మీడియా,డిసెంబర్ 23, అమరావతి :



ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో టిడిపి అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పును ఏపీ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఇటీవలే ఈ పిటిషన్‌పై విచారణ ముగియగా.. శుక్రవారం సీఐడీ, చంద్రబాబు తరపు న్యాయవాదులు లిఖిత పూర్వక వాదనలు సమర్పించారు. వీటిని పరిశీలించిన ఉన్నత న్యాయస్థానం తాజాగా తీర్పును రిజర్వ్ చేసింది. అమరావతి మాస్టర్ ప్లాన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, దాన్ని అనుసంధానించే ఇతర రోడ్ల అలైన్ మెంట్‌లో అక్రమాలు జరిగాయంటూ వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ ఫిర్యాదుతో ఏపీ సీఐడీ చంద్రబాబు సహా పలువురిపై కేసు నమోదు చేసింది. టీడీపీ అధినేత చంద్రబాబును ఏ1 గా పేర్కొంటూ విచారణ చేపట్టింది. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ చంద్రబాబు సెప్టెంబర్‌లో హైకోర్టును ఆశ్రయించారు. చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు.. శుక్రవారం ఏపీ సీఐడీ, చంద్రబాబు తరపు లాయర్లు సమర్పించిన లిఖితపూర్వక వాదనలు పరిశీలించింది. శనివారం తీర్పును రిజర్వ్ చేస్తూ నిర్ణయాన్ని ప్రకటించింది.

అంకుర ఆసుపత్రిలో భారీ అగ్నిప్రమాదం

- **రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది..**

టీ మీడియా, డిసెంబర్ 23,హైదరాబాద్:

మెహదీపట్నంలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అంకుర ఆసుపత్రిలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. మంటలను ఆదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గుడిమల్కాపూర్ లో ఈ ఘటన చోటు చేసుకుంది. పై అంతస్తులో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. మొత్తం భవనం 10 అంతస్తుల్లో ఉండగా టెర్రస్ లో మంటలు వ్యాపించాయి. టెర్రస్ పైన ప్లాస్టిక్ వస్తువులు, ఫ్లెక్సీలు ఉండటంతో మంటలు వేగంగా పక్కకు విస్తరించాయి. చిన్న పిల్లల ఆసుప్రతి కావడంతో ఎంత మంది మంటల్లో చిక్కుకున్నారు, ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఇప్పటికే అక్కడకు చేరకున్న మూడు అగ్నిమాపక యంత్రాలు మంటలను ఆర్పేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. అయిదవ ఫ్లోర్లో నేమ్ బోర్డ్ లో షాట్ సర్క్యూట్ జరగడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు గుర్తించారు. గంటసేపు తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు ఫైరింజన్ సిబ్బంది. పై అంతస్తులో మంటలు వ్యాపించడంతో నిప్పు రవ్వలు గాల్లో ఎగురుతూ కిందకు పడ్డాయి. ఆసుపత్రిలోని పేషెంట్లను బయటకు తీసుకొచ్చే ప్రయత్నం చేశారు ఆసుపత్రి సిబ్బంది. ఆసుపత్రిలో ఎక్కువ సంఖ్యలో గర్భిణీలు, చిన్న పిల్లలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన గురించి తెలుసుకున్న వెంటనే పోలీసులు ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా రోగులను కాపాడే ప్రయత్నం చేశారు. రోగికి సంబంధించిన బంధువులు ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ చుట్టుపక్కల ప్రాంతాలన్నీ పూర్తి ట్రాఫిక్ ఏర్పడింది. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు పోలీసులు.

చంద్రబాబుతో ప్రశాంత్ కిషోర్ భేటీ

టీ మీడియా,డిసెంబర్ 23, హైదరాబాద్బ్యూరో :

ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో ఏపీలో పొలిటికల్ పరిణామాలు స్పీడ్‌గా మారుతున్నాయి. తాజాగా చంద్రబాబుతో ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ భేటీ అయ్యారు. ఈ సారి ఆయన టీడీపీ కోసం పనిచేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఈ భేటీపై అధికారిక ప్రకటన రావడమే తరువాయి అన్నట్లుగా పరిస్థితులు మారాయి. గతంలో పీకే జగన్ నేతృత్వంలోని వైసీపీ కోసం పనిచేసిన విషయం తెలిసిందే. ఏపీ రాజకియాల్లో బ్లాస్టింగ్ న్యూస్.. చంద్రబాబుతో ప్రశాంత్ కిషోర్ భేటీఆంధ్రా రాజకీయాలకు సంబంధించి బ్రేకింగ్ న్యూస్ ఇది. టీడీపీ అధినేత చంద్రబాబుతో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ భేటీ అయ్యారు. నారా లోకేష్, కిలారి రాజేష్‌లో కలిసి ప్రత్యేక విమానంలో విజయవాడ వచ్చారు పీకే. అనంతరం.. ఉండవల్లిలోని నివాసంలో చంద్రబాబుతో భేటీ అయ్యారు. ప్రశాంత్ కిషోర్, చంద్రబాబు సమావేశంలో గత కొంతకాలంగా టీడీపీ వ్యూహకర్తగా పనిచేస్తున్న రాబిన్ శర్మ కూడా పాల్గొన్నారు. రాబిన్ శర్మ టీం సర్వేలపై సమావేశంలో చర్చించనున్నారు. కాగా గత ఎన్నికల సమయంలో వైసీపీ తరఫున పనిచేశారు ప్రశాంత్ కిషోర్.యువగళం పేరిట నారా లోకేశ్ చేపట్టిన పాదయాత్ర ఇటీవల ముగిసిన విషయం తెలిసిందే. పాదయాత్ర ముగియడంతో పార్టీ ఎన్నికల సన్నద్ధతపై వివిధ స్థాయిల్లో సమావేశాలు నిర్వహిస్తున్నారు. టికెట్ల కేటాయింపు, జనసేనతో పొత్త విషయంలో కూడా కీలక చర్చలు జరుగుతున్నాయి. ఎన్నికల ముందే సోషల్ మీడియాను మరింత బలోపేతం చేసేందుకు వ్యూహాలు రచిస్తుంది టీడీపీ.

పీవీ నరసింహారావు తెలంగాణలో పుట్టడం గర్వంగా ఫీల్ అవుతున్నా

- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

టీ మీడియా,డిసెంబర్ 23, హైదరాబాద్:

మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత దేశ ప్రధానిగా, దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టారు అని చెప్పుకొచ్చారు. పీవీ తెలంగాణలో పుట్టడం గర్వంగా ఫీల్ అవుతున్నాను. చిన్ననాటి నుంచే పీవీకి దేశం అంటే ప్రేమ. అనేక భాషలపై ఆయనకు మంచి పట్టు ఉందని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా భూసంస్కరణల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకున్న మహానుభావుడు పీవీ నరసింహారావు అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పీవీ నరసింహారావు ఎన్నో గొప్ప సాహస నిర్ణయాలు తీసుకున్నారు అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. పీవీ పాలనా దక్షత ఇతర రాష్ట్రాలకు ఉదాహరణగా నిలిచింది. పీవీ పాలనా అనుభవం అందరికీ స్ఫూర్తిదాయకం. దేశం ఆర్థికంగా రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానిగా పీవీ కీలక భూమిక పోషించారు. పీవీ పాలనా దక్షత అనితర సాధ్యమని ఆయన చెప్పుకొచ్చారు. గొప్ప మహానుభావుడు అయిన పీవీని దేశానికి అందించిన కాంగ్రెస్ కు కృతజ్ఞతలు. పీవీ ఆలోచనలను, మార్గాన్ని ముందుకు తీసుకు వెళ్ళేందుకు భవిష్యత్ తరాలు నడుం బిగించాలి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

ముగిసిన రాష్ట్రపతి పర్యటన..

- **విమానాశ్రయంలో గవర్నర్, సీఎం వీడ్కోలు..**

టీ మీడియా, డిసెంబర్ 23, హైదరాబాద్బ్యూరో :

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన ముగిసింది. శీతాకాల సెలవుల కోసం ఈనెల 18న రాష్ట్రానికి వచ్చిన రాష్ట్రపతి.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భూదాన్ పోచంపల్లిలో పర్యటించారు. గత రాత్రి బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉదయం హకీంపేటలో రాష్ట్రపతికి గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అధికారులు వీడ్కోలు పలికారు. అనంతరం ఆమె ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరారు.

పీవీ నరసింహా రావు బహుముఖ ప్రజ్ఞాశాలి

- **శాసన మండలి చైర్మన్ గుత్తా**

టీ మీడియా, డిసెంబర్ 23, నల్లగొండ :

మాజీ ప్రధానమంత్రి, దివంగత నేత పీవీ నరసింహా రావు వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్మరించుకున్నారు. నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బహుముఖ ప్రజ్ఞాశాలి, అనేక భాషల్లో అనర్గళంగా మాట్లాడే గొప్ప మేధావి పీవీ నరసింహా రావు అన్నారు. ఆయన రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు ఎనలేని సేవ చేశారన్నారు. దేశానికి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించి తెలుగువాడి ఖ్యాతిని ప్రపంచ స్థాయికి పెంచారని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కనగల్ జడ్పీటీసీ చిట్ల వెంకటేశం, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఐతగొని స్వామి గౌడ్, గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర రావు, హరికృష్ణ, మాజీ ఎంపీపీ దైదా రజిత రెడ్డి, రామలచ్చయ్య, మునాస వెంకన్న, చిలకరాజు శ్రీనివాస్, కేశవ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పివికి భారత రత్న ఇచ్చి గౌరవించాలి

- **బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

టీ మీడియా, డిసెంబర్ 23, హైదరాబాద్ :

అప్పుల్లో కూరుకుపోయిన దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనత పీవీది అని కొనియాడారు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ . పివి వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పివిఘాట్ సమాధిపై పూలమాలలు వేసి నివాళులర్పించారు%శా% అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, పీవీ నరసింహా రావు ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పీవీకి భారత రత్న ఇచ్చి గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.. కాంగ్రెస్‌కు ఆయన ఎంతో సేవ చేశారని, కానీ ఆ పార్టీ పీవీకి తీరని అన్యాయం చేసిందని గుర్తుచేశారు.

అరెస్టులపై కాదు.. అంగన్‌వాడీ సమస్యలపై దృష్టిపెట్టండి

- **టీడీపీ అధినేత చంద్రబాబు**

టీ మీడియా, డిసెంబర్ 23, అమరావతి:



అక్రమ అరెస్టులపై కాదు.. అంగన్‌వాడీల సమస్యలపై దృష్టిపెట్టండి అంటూ వైసీపీ ప్రభుత్వంపై టీడీపీ అధినేత చంద్రబాబు మండిపడ్డారు. సమస్యల పరిష్కారం కోసం 11 రోజులుగా సమ్మెలో ఉన్న అంగన్‌వాడీల నిరసనలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం జగన్ ప్రభుత్వ అహంకార దోరణికి నిదర్శనమని మండిపడ్డారు. సేవకు ప్రతిరూపంగా ఉన్న అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో ప్రయత్నం చేయకపోగా న్యాయం కోసం రోడ్డెక్కిన వారి నిరసనలను అణిచివేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తంచేశారు. 2014 నాటికి రూ. 4,200 వేతనం పొందుతున్న అంగన్‌వాడీలకు తమ ప్రభుత్వ హయాంలో రూ. 6,300 పెంచి రూ. 10,500 చేశామని తెలిపారు. ఎటువంటి ఆంక్షలు లేకుండా సంక్షేమ పథకాలు అందించామన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరవాత అంగన్వాడీల కష్టాలు మొదలయ్యాయని వారి కష్టాలను పట్టించుకోకుండా జీతం పెంచమని కోరేవారిపై దుర్మార్గంగా వ్యవహరిస్తోంది అంటూ విమర్శించారు. పెరిగిన ఖర్చులకు అనుగుణంగా వారి జీతాలు పెంచలేదని.. ఉన్న జీతాల చెల్లింపులు కూడా చేయలేదంటూ మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం అర్థం లేని ఆంక్షలు పెట్టి వారి సంక్షేమ పథకాలకు కోతలు పెడుతోందన్నారు. అంగన్వాడీలు చేపట్టిన సమ్మెను విచ్చిన్నం చేయడానికి పోలీసులు, వైసీపీ నేతలు అనుసరిస్తున్న విధానం నివ్వెరపరిచిందన్నారు. న్యాయ బద్ధమైన డిమాండ్లతో 11 రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తుంటే పిలిచి మాట్లాడే ప్రయత్నం చేయకపోవడం వైసీపీ ప్రభుత్వం నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడని హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు వెళ్లి ఎన్ఆర్ఐ యువకుడిని అరెస్టు చేయడంపై పెట్టి శ్రద్ధ%శా%అంగన్ వాడీ సమస్యల పరిష్కారంపై ఈ ప్రభుత్వం ఎందుకు పెట్టలేకపోతుంది? అంటూ ఎన్నారై యశ్ అరెస్ట్ గురించి ప్రశ్నించారు. అనారోగ్యంతో ఉన్న తల్లి కోసం స్వదేశానికి వస్తున్న ఎన్ఆర్ఐ యువకుడు యశ్ బొద్దులూరి అరెస్టు కోసం పోలీసులను ప్రత్యేకంగా పక్క రాష్ట్రానికి పంపించి అరెస్టు చేశారంటూ మండిపడ్డారు. యశ్ ను అరెస్ట్ చేయటానికి పెట్టిన శ్రద్ధ ఇంటి పక్కన నిరసనలు చేస్తున్న అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించేందుకు కనీసం సమయం పెట్టలేదని మండిపడ్డారు. ఇటువంటి చర్యలతో జగన్ ప్రభుత్వ విధానాలేంటో ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరంముందన్నారు. ప్రభుత్వం అక్రమ కేసులు, నోటీసులు, వేధింపుల కోసం వెచ్చిస్తున్న సమయాన్ని అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారంపై పెట్టాలని డిమాండ్ చేశారు చంద్రబాబు.

సెంచురీ ప్లై వుడ్ పరిశ్రమ యూనిట్‌ను ప్రారంభించిన సీఎం జగన్

టీ మీడియా, డిసెంబర్ 23, బద్వేలు:

శనివారం నుంచి మూడు రోజుల పాటు సీఎం జగన్ కడప జిల్లాలో పర్యటించనున్న సంగతి తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా బద్వేలు నియోజకవర్గం గోపవరంలో సెంచురీ ప్లై వుడ్ పరిశ్రమ యూనిట్‌ను సీఎం జగన్ తమ చేతుల మీదుగా ప్రారంభించారు. గోపవరంలో సెంచురీ ప్లై పరిశ్రమలోని ఎండీఎఫ్, హెచ్‌పీఎల్ ప్లాంట్‌లను ఆయన ప్రారంభించారు. అనంతరం సంస్థ ఉద్యోగులతో ఇంటరాక్షన్ అయ్యారు. కడప జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు పై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. బద్వేల్ నియోజకవర్గం గోపవరం దగ్గర 490 ఎకరాల్లో పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేసింది. పారిశ్రామిక పార్క్‌లో యాంకర్ యూనిట్‌గా సెంచురీ ప్యానల్స్ ఇండిస్ట్రీ ఏర్పాటు జరిగింది. వంద ఎకరాల్లో 1,000 కోట్ల పెట్టుబడితో పరిశ్రమ ఏర్పాటు చేశారు. 2,266 మందికి ప్రత్యక్ష ఉపాధి, మరిన్ని వేల మందికి పరోక్ష ఉపాధి లభించనుంది. సరిగ్గా రెండేళ్ళ కిందట సెంచురీ ప్యానల్స్ పరిశ్రమను డిసెంబర్ 23, 2021న భూమి పూజ చేశారు. ఇవాళ సెంచురీ పరిశ్రమ యూనిట్‌ను సీఎం జగన్ ప్రారంభించడం గమనార్హం. అనంతరం హెలికాప్టర్‌లో తిరిగి కడపకు సీఎం జగన్ చేరుకోనున్నారు. కడప రిమ్స్ వద్ద డాక్టర్ వైఎస్సార్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, డాక్టర్ వైఎస్సార్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్, డాక్టర్ వైఎస్సార్ క్యాన్సర్ కేర్ బ్లాక్ ప్రారంభోత్సవంలో పాల్గనన్నారు. ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిని ప్రారంభించనున్నారు. అక్కడి నుంచి వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంకు సీఎం జగన్ చేరుకోనున్నారు. స్టేడియంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఫ్లడ్ లైట్లను ప్రారంభించనున్నారు. అనంతరం ఆధునికీకరించిన కలెక్టరేట్ భవనం, అంబేద్కర్ సర్కిల్, వై జంక్షన్, కోటిరెడ్డి సర్కిల్, సెవెన్ రోడ్స్ సర్కిల్ ప్రారంభించనున్నారు. మరికొన్ని అభివఅద్ది కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నారు. రాత్రికి ఇడుపులపాయలోని వైఎస్సార్ ఎస్టేట్‌లో బస చేయనున్నారు.

వైకుంఠనాథుని కృపా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- **ఎమ్మెల్యే హరీష్ రావు**

టీ మీడియా, డిసెంబర్ 23, సిద్దిపేట :

రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా సిద్దిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, అదేవిదంగా పారుపల్లి వీధిలో గల పాత వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వైష్ణవ ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి వైభవంగా జరుగుతుందని, ఈ పర్వదినంనా ఉత్తర ద్వారా దర్శనం ప్రత్యేకత అని అన్నారు. స్వామి దయతో రాష్ట్ర ప్రజలు అందరు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. దేశం, రాష్ట్రంలో కరోనా లాంటి మహమ్మారి ప్రబలకుండా చూడాలని ప్రార్థించారు. ప్రజలందరూ ఈ పర్వదినాన్ని వేడుకగా జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి హరీష్ రావుకు ఆశీర్వాదం ఇచ్చారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు

టీ మీడియా, డిసెంబర్ 23, మహానంది:

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు తెల్లవారుజామునే అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ, శ్రీ సేవ సమితి కమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో, సుందరంగా తీర్చిదిద్దారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

టీ మీడియా, డిసెంబర్ 23, రేవల్లి :

మండలంలోని కేశంపేట పాత తండాకు చెందిన ఆంగోత్ బాల్య నాయక్ (45), శనివారం దాదాపుగా తెల్లవారుజామున 4:30 గంటల సమయంలో గుండెపోటుతో అకస్మాత్తుగా మరణిం చాడు. ఇట్టి విషయాన్ని వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకుపోగా మండల ఇన్చార్జ్ సత్యశీలా రెడ్డి ద్వారా తక్షణ ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో ముఖ్య అతిథులు

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్

టీ మీడియా, డిసెంబర్ 23, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ని పురస్కరించుకొని ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్న వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్. స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు ఘనంగా స్వాగతం పలికారు. వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ప్రసంగిస్తూ పవిత్ర వైకుంఠ ఏకాదశి సందర్భంగా వనపర్తి జిల్లా ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకొని ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజ నంద లాల్ పవర్,వనపర్తి జిల్లా మున్సిపల్ లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ సంచిత్ గ%శీ%గార్వాల్, వనపర్తి జిల్లా కలెక్టర్ సిసి కిరణ్ కుమార్ రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేసిన అశ్వాపురం సర్పంచ్

టీ మీడియా, డిసెంబర్ 23, అశ్వాపురం :

శనివారం గౌతమి నగర్ లో తెలంగాణ రాష్ట్ర క్రీడలు జరుగుతున్న సందర్భంలో భారజల గార జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. జగ్గారావు ని అశ్వాపురం సర్పంచ్ శ్రీమతి బానోతు శారదా గౌతమి నగర్ కాలనీకి చెందిన పన్నుల విషయంలో వినతి పత్రం సమర్పించినారు. గౌతమి నగర్ కాలనీకి సంబంధించిన పన్నుల విషయంలో గత20 ఏళ్లుగా పన్నులు చెల్లిస్తూ వస్తున్నారు. గత మే నెలలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి శ్రీ జాదవ్ ఒక లేఖ రాస్తూ ఆర్టికల్285(1) రాజ్యాంగంలో నిబంధన ప్రకారము పన్నులు కేంద్ర ప్రభుత్వ పరిధిలో కాలనీ సంబంధించిన పన్నులు చెల్లించాల్సిన అవసరం లేదని లేఖ రాస్తూ సర్వీస్ టాక్స్ కింద 16.077/- రూపాయల డిడిని పంపించినారు. గత 20 సంవత్సరాలుగా పన్ను చెల్లిస్తూ వస్తున్నారు. గతంలో 2021-2022 గాను ఆరు లక్షల 15 వేల 442. రూపాయలు చెల్లించి ఉన్నారు. గత20 సంవత్సరాల క్రితం ఇదే జీవో పాతకాలపు జీవో అని అధికారులు చెప్పినారు. ఇదే నియోజకవర్గంలో సింగరేణి గనులు. ఐ టి సి పేపర్ మిల్లు. బిటిపిఎస్ థర్మల్ కేంద్రం వాళ్లు వారున్న గ్రామపంచాయతీలో కోట్లాది రూపాయల ఇంటి పనులు చెల్లించి. అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు. కావున అధికారులు మా విజ్ఞప్తిని పట్టించుకోవడం లేదు. కనుక మీరు జనరల్ మేనేజరు గా మా గ్రామ పంచాయతీకి రావలసిన పన్నుల విషయంలో సహకరించగలరని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి ఎం సుజాత. శ్రీమతి గంగాభవాని. గాదే కేశవరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమానికి సర్పంచ్ శ్రీమతి బానోదు శారద వహించారు.

వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

టీ మీడియా, డిసెంబరు 23, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి వనపర్తి వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో పాల్గొన్నారు. అనంతరం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా కుటుంబ సమేతంగా పాల్గొని వెంకటేశ్వర ఆలయం దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సకల భోగభాగ్యాలతో ఉండాలని మరోసారి వైకుంఠ ఏకాదశి లో పాల్గొనాలని నూతన ప్రభుత్వం ఏర్పాటు అయినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వం సాఫీగా నడక నడవాలని కోరుకున్నారు. మరొకసారి వనపర్తి నియోజకవర్గం ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ ప్రధాన పూజారి రఘునాథ చార్యుల మాట్లాడుతూ అత్యంత వైభవంగా ఈ యొక్క ముక్కోటి ఏకాదశి ఉత్సవానికి జరుపుకుంటున్న ఈ రోజు ఉదయం స్వామివారు పలకరిస్తూ స్వామి చేసిన తర్వాత మన ఎమ్మెల్యే దర్శనం చేసుకోవడం జరిగింది. తప్పకుండా ముక్తి కలుగుతుంది నిరంతరము స్వామి యొక్క దర్శనం చేసుకునే అవకాశం ఉంటుంది దాదాపు ఒక 40 వేల మంది వరకు కూడా ఈ యొక్క కార్యక్రమంలో ఉత్తర ద్వారం నుంచి దర్శనం చేసుకున్న భక్తులకు ముక్తి కలుగుతుందని ఆలయ ప్రధాన పూజారి రఘునాథాచార్యులు అన్నారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు అత్యంత వైభవంగా ఈ యొక్క ముక్కోటి ఏకాదశి ఉత్సవానికి జరుపుకుంటున్న రోజు ఉదయం స్వామివారు పలకరిస్తూ స్వామి చేసిన తర్వాత మన ఎమ్మెల్యే దర్శనం చేసుకోవడం జరిగింది. తప్పకుండా ముక్తి కలుగుతుంది నిరంతరము స్వామి యొక్క దర్శనం చేసుకునే అవకాశం ఉంటుంది. దాదాపు ఒక 40 వేల మంది వరకు కూడా ఈ యొక్క కార్యక్రమంలో ఉత్తర ద్వారం నుంచి దర్శనం చేసుకున్న భక్తులకు ముక్తి కలుగుతుందని శాస్త్రాలు చెప్తున్నాయని ఆలయ ప్రధాన పూజారి రఘునాథాచార్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్, చీర్ల సత్యం, జయసుధ, మధు గౌడ్, బ్రహ్మం చారి, సుమిత్ర, యాదగిరి , విభూతి నారాయణ, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కోఆప్షన్ నెంబర్ కైరున్ బేగం, షఫీ, ఏ ఆర్ గౌడ్ రామ్ రెడ్డి, కూరగాయల రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆల్ఫోర్స్‌లో క్రిస్మస్, ముక్కోటి ఏకాదశి, రైతు దినోత్సవ వేడుకలు

టీ మీడియా, డిసెంబర్ 23. పెద్దపల్లి:

ప్రపంచవ్యాప్తంగా క్రిస్టియన్ల ఆరాధ్య దైవమైన ఏసుక్రీస్తు జన్మదినాన్ని స్మరించుకునే వార్షిక పండుగ క్రిస్మస్ పండుగ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి అన్నారు. డిసెంబర్ 25న జరుపుకునే ఈ పండుగ విశిష్టతను తెలుపుతూ శనివారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో అంగరంగ వైభవంగా విద్యార్థులచే క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా పాఠశాలలో అన్ని మతాలకు సంబంధించిన వేడుకలను విద్యార్థులచే నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని మతాలకు సంబంధించిన విషయపరిజ్ఞానం విద్యార్థులకు తెలియచెప్పేందుకు ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని విద్యార్థి దశలోనే అన్ని రంగాల్లో వారికి అవగాహన పెంచేందుకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందుంటాయి అన్నారు. అలాగే దేశానికి వెన్నుముక అయినటువంటి రైతులకు సంబంధించిన రైతు దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించామని తెలిపారు. రైతు దేశానికి అందిస్తున్న సేవలను వారి కష్టాలను తెలుపుతూ విద్యార్థులచే నాటిక ప్రదర్శన చేశారన్నారు. అంతే కాకుండా ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఏకాదశి విశిష్టతను తెలుపుతూ విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్లు పలువురిని ఆకర్షించింది. ఒకేరోజు క్రిస్మస్ ముక్కోటి ఏకాదశి రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఓరుగల్లు ఎంపీ టికెట్‌పై నేతల గురి..

- తెరవెనక పావులు కదుపుతున్న అశావాహులు..?

టీ మీడియా,డిసెంబర్ 23, వరంగల్ :

పోరాటాల పురిటిగడ్డ వరంగల్ పార్లమెంట్ స్థానం ఇప్పుడు హాట్ ఫేవరెట్‌గా మారింది. ఎస్సీ రిజర్వ్ కేటాయించిన ఈ స్థానం నుండి పోటీ కోసం పలువురు కీలక నేతలు పోటీ పడుతున్నారు. ఇప్పటికే అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకుని ఒక్క ఛాన్స్ అని వేడుకుంటున్నారు అశావాహులు. పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ప్రధాన రాజకీయ పార్టీలో హడావుడి మొదలైంది. ఆశావాహులు తెగ ఆరాటపడుతున్నారు. కానీ ఆ పార్లమెంట్ స్థానం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. అక్కడ ఇప్పటికే ఆశావాహులు టిక్కెట్ కోసం తెగ ప్రయత్నాలు చేస్తుంటే, ప్రధాన రాజకీయ పార్టీలన్నీ గెలుపు వ్యూహాల్లో నిమగ్నమయ్యాయి.. ఇంతకీ ఆ స్థానం ఏది..? ఆ స్థానంపై ఎందుకంత ఫోకస్ పెరిగింది..? టిక్కెట్ కోసం ఆరాటపడుతున్న ఆ నేతలు ఎవరు..? అన్నదీ ఆసక్తి రేపుతోంది. పోరాటాల పురిటిగడ్డ వరంగల్ పార్లమెంట్ స్థానం ఇప్పుడు హాట్ ఫేవరెట్‌గా మారింది. ఎస్సీ రిజర్వ్ కేటాయించిన ఈ స్థానం నుండి పోటీ కోసం పలువురు కీలక నేతలు పోటీ పడుతున్నారు. ఇప్పటికే అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకుని ఒక్క ఛాన్స్ అని వేడుకుంటున్నారు అశావాహులు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నేతల్లో విపరీతమైన పోటీ నెలకొంది. బీఆర్ఎస్ పార్టీ నుండి సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్‌కు ఈసారి విశ్రాంతి తప్పదనే ప్రచారం జోరు అందుకుంది. ఆయన స్థానంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను బరిలోకి దింపుతారని ప్రచారం జరుగుతుంది. లేదంటే స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఆయన కాదంటే కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యను బరిలోకి దింపే అవకాశాలు ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీలో హాట్ హాట్ చర్చ జరుగుతుంది..ఇక అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు వరంగల్ పార్లమెంట్ స్థానం ఆసక్తికర చర్చగా మారింది. ఈ నియోజవర్గ ఇంచార్జ్‌గా కొండా సురేఖనుపార్టీ అధిష్టానం నిర్ణయించి పావులు కదుపుతోంది. ఈ స్థానం నుండి పోటీకోసం మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య విపరీతంగా ప్రయత్నాలు చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఇదే పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసి ఓటమిపాలైన దొమ్మటి సాంబయ్య కూడా ఇదే స్థానంపై ఆశలు పెట్టుకున్నారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండని పార్టీ అధిష్టానాన్ని వేడుకుంటున్నారు.. ఇంకొక వైపు రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు ఉన్న అద్దంకి దయాకర్ కూడా ఇదే స్థానం నుంచి పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతుంది. మరొక వైద్యుడు, ఒక సీనియర్ దళిత జర్నలిస్టు కూడా ఈ స్థానం నుండి పోటీకోసం కాంగ్రెస్ పార్టీ టికెట్ అభ్యర్థిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇదిలావుంటే పొత్తులో బాగంగా కమ్యునిస్టు నేతలు కూడా ఈ స్థానం డిమాండ్ చేసే అవకాశం ఉంది. అయితే వరంగల్ పార్లమెంట్ స్థానంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా అందులో ఆరు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా గెలుపొందారు%శా% కేవలం ఒక్క స్టేషన్ ఘన్‌పూర్ మాత్రమే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఈ స్థానం కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి అత్యంత ప్రతిష్టాత్మకంగా మారిన నేపథ్యంలో ఇక్కడి నుండి బలమైన నేతను బరిలోకి దింపాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం యోచిస్తున్నట్లుగా సమాచారం%శా% ఆ బలమైన దళిత నేత ఎవరూ..? ఎవరికి టిక్కెట్టు దక్కుతుంది అనేదీ ఆసక్తికరంగా మారింది. ఇక భారతీయ జనతా పార్టీ నుండి మంద కృష్ణ మాదిగను బరిలోకి దింపుతారని ప్రచారం జరుగుతుంది. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షాతో సత్సంబంధాలు ఉన్న మందకృష్ణను వరంగల్ పార్లమెంటు స్థానం నుండి బరిలోకి దింపితే మాదిగలంతా గంప గుత్తగా బీజేపీ వైపు ఉంటారని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అన్ని ప్రధాన రాజకీయ పార్టీల్లో ఆశావాహులు ఆరాటపడుతున్నారు. కానీ ధన బలం, ప్రజాబలం కలిగిన నేతలను బరిలోకి దింపేందుకు అన్ని ప్రధాన రాజకీయ పార్టీల్లో మేధోమథనం జరుగుతున్నట్లు సమాచారం.

అప్పుడే వందేళ్లు నిండేనా..

- పదేళ్లకే మృత్యువాత - కన్నవారికి కడుపు కోతా
- మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 23, రేవల్లి :

గోపాల్ పేట మండలం బుద్ధారం గ్రామంలో ఎరుకలి అచ్యుతయ్యా కుమారుడు చరణ్ తేజ (10). అకస్మాత్తుగా తీవ్ర కడుపు నొప్పి తో బాధపడుతున్న కుమారుణ్ణి హాస్పిటల్ లో చేర్పించగా దురదృష్టవశాత్తు మృతి చెందారు. ఆటపాటలతో అల్లారుముద్దుగా కళ్ళ ముందు తిరుగుతూ ఆడుతూ పాడుతూ ఉంటే మా కష్టసుఖాలను మైమరిపించే చరణ్ తేజ్ పదేళ్లకే ఆయుష్ మూడేనా, ఆ దేవుడికి మా పై కనికరం లేకపాయను అప్పుడే వందేళ్లు నిండేనా నాయనా నిన్ను విడచి మేము ఎలా ఉండాలి అని తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి అందరిని కంటతడి పెట్టించాయి.

ఎమ్మెల్యే ఆర్థిక సహాయం : ఇట్టి విషయాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికీ తీసుక పోగ , మండల ఇంఛార్జి సత్యశీలా రెడ్డి ద్వారా తక్షణ సహాయం కింద శనివారం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్య క్రమంలో గ్రామ ప్రెసిడెంట్ చంద్రయ్య, మండల ఉపాధ్యక్షులు పెంటారావు, జనరల్ సెక్రటరీ రాచాలా ఎల్లాగౌడు, తోల్ల మధు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర

- ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 23, వనపర్తి బ్యూరో :

యువత ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్య, క్రీడలు, రాజకీయ రంగాలలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అకాంక్షించారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోనీ పాలిటెక్నిక్ కళాశాల ఆడిటోరియంలో జిల్లా స్థాయి యువజన క్రీడల ఉత్సవాలను ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘా వారు మాట్లాడుతూ యువత తమకు ఆసక్తి గల రంగాలలో ప్రావీణ్యం సాధించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.

స్వామి వివేకానంద జన్మదినం పురస్కరించుకుని 67 వ జాతీయ యువజన ఉత్సవాలలో భాగంగా యువతలో నైపుణ్యం వెలికితీసేందుకు వనపర్తి జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో నిర్వహిస్తున్న జానపద నృత్యాలు, గేయాలు, పోస్టర్ తయారీ, కథారచన, ప్రకృత్వ, ఫోటోగ్రఫీ విభాగలలో మొదటి స్థానం సాధించిన ప్రతిభావంతులు రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలలో పాల్గొంటారన్నారు. బాలసదన్ బాలికల నృత్యం చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, ఎంపీపీ కిచ్చా రెడ్డి, యువజన, క్రీడల శాఖ జిల్లా అధికారి సుధీర్ రెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి సురేందర్ రెడ్డి, కౌన్సిలర్ లు, మహేష్, రాధాకృష్ణ, సత్యం సాగర్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్, విద్య శాఖ, క్రీడా శాఖ, బాలసదన్ అధికారులు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్కెబిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవం

- ఎర్రోళ్ల నరేష్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్కెబిఎస్

టీ మీడియా,డిసెంబర్ 23, మంచిర్యాల :

సింగరేణి కార్మిక బిడ్డల సంఘం ఆధ్వర్యంలో శనివారం సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శ్రీరాంపూర్ లోని సింగరేణి కార్మిక విగ్రహానికి పూలమాల వేసి,స్వీట్స్ తినిపించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోళ్ల నరేష్ మాట్లాడుతూ... కార్మికుల సేవలు గుర్తు చేసుకుంటూ ప్రతి రోజు ప్రాణాన్ని అరచేతిలో పెట్టుకుని మన దేశానికే రాష్ట్రానికి వెలుగులు పంచుతున్న కార్మికుల సేవలు ఏనలేనివి అని,విధి నిర్వహణ లో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల సేవలు వెలకట్టలేనివని, కారుణ్య నియామకాలు కోసం సింగరేణి కార్మిక బిడ్డల సంఘం ఎనలేని పోరాటం చేసిందని,సింగరేణి కార్మికుల ఆదాయపు పన్ను రద్దు చెయ్యాలని,సింగరేణి లాభాలలో ఉన్నందున,నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా సింగరేణి యాజమాన్యం కృషి చెయ్యాలని,కారుణ్య నియామకాల శాతం పెంచాలని,క్యాటీన్ లలో సౌకర్యాలు మెరుగుపరచాలని,కార్మికులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చెయ్యాలని,సింగరేణి కార్మిక ,కార్మికేతర బిడ్డలకు ఉపాధిని కలిపించేలా సింగరేణి యాజమాన్యం కృషిచేయ్యాలని,ముఖ్యంగా సింగరేణిని ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాన్ని ఖండిస్తున్నమని,ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతామని సింగరేణి కార్మిక బిడ్డల సంఘం తెలియజేస్తుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోళ్ల నరేష్,జిల్లా అధ్యక్షులు దూట లింగస్వామి,జిల్లా నాయకులు చొక్కుల మల్లేష్,కడమండ రాజేష్,సాగి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

- ఎమ్మెల్యే మేఘా రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 23, వనపర్తి బ్యూరో :

వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని శ్రీరంగాపురం మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మొదటగా మూల విరాట్ శ్రీ రంగనాయక స్వామికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం ఆలయంలోని ఉత్తర ద్వారం వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక దక్షిణలు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో పట్టపగలు దొంగతనం

టీ మీడియా, డిసెంబర్ 23, వనపర్తి బ్యూరో :

కొత్తకోట పట్టణంలోని ఎ. కిష్టయ్య కాలనీలో పట్టపగలు దొంగతనం జరిగినట్లు ఎస్సై మంజునాథ్ రెడ్డి కి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఎస్సై మంజునాథ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సహారా కంపెనీలో పనిచేస్తున్న రాఘవేంద్ర, లావణ్య దంపతులు కొత్తకోట పట్టణంలో నివాసం ఉంటున్నారు. రాఘవేందర్ ఆత్మకూరులో ఉన్న సహారా కంపెనీ ఆఫీస్ కు ఎప్పటిలాగా శుక్రవారం 10 గంటలకు వెళ్లాడు. భార్య లావణ్య ఇంటికి తాళం వేసి వారి సొంత దుకాణమైన కిరాణా షాప్ కు వెళ్ళింది. దంపతులు ఇద్దరు రాత్రి 9:30 కు ఇంటికి చేరుకోగా ఇల్లు అప్పటికే తెరుచుకొని ఉండడంతో దొంగతనం జరిగినట్లు గుర్తించారు. శుక్రవారం రాత్రి 9:30 గంటలకు ఫోన్ ద్వారా రాఘవేందర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై మంజునాథ్ రెడ్డి సిబ్బంది తో వచ్చి దొంగతనం జరిగిన ఇంటిని చుట్టు పక్కల పరిసరాలను పరిశీలించారు. 30 వేల నగదు, మూడు తులాల బంగారం పోయినట్టు పోలీసులు గుర్తించారు. శనివారం ఉదయం క్లూస్ టీమ్ ను పిలిపించి వేలిముద్రలు పరిశీలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మంజునాథ్ రెడ్డి తెలిపారు.

కుక్కలు, కోతుల దాడుల నుండి ప్రజల ప్రాణాలను కాపాడండి

- కార్పొరేషన్ కమిషనర్‌కు వినతి అందజేసిన డీవైఎఫ్ఐ నాయకులు

టీ మీడియా, డిసెంబర్ 23, గోదావరిఖని :

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కుక్కలు, కోతుల దాడుల నుండి ప్రజల ఆరోగ్యాన్ని ప్రాణాలను కాపాడాలని భారత ప్రజాతంత్ర యోజన సమైక్య (డివైఎఫ్ఐ) రామగుండం కమిటీ ఆధ్వర్యంలో శనివారం కార్పొరేషన్ కమిషనర్ నాగేశ్వర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కొంటు సాగర్ మాట్లాడుతూ... పారిశ్రామిక ప్రాంతంలో గత కొన్ని రోజులుగా కుక్కలు కోతులు ప్రజల మీద దాడులు చేస్తూ భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయన్నారు. అదే విధంగా ఈ మధ్య కాలంలో కుక్కలకు చర్మ వ్యాధులు సోకడం వ్యాధి నియంత్రణకు చర్యలు తీసుకోకపోవడం వల్ల పారిశ్రామిక ప్రాంతంగా అన్ని కుక్కలకు కూడా ఈ చర్మ వ్యాధి సోకడంతో ప్రజలందరూ కూడా తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. వీటితో పాటు పారిశ్రామిక ప్రాంతంలో కోతుల సమస్య కూడా తీవ్ర స్థాయిలో ఉందని ఇళ్లల్లో ఉండే ప్రజల పైన ఇళ్ల పైన దాడులు చేస్తూ ప్రజలందరినీ కూడా భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి అని వారు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. కాబట్టి వెంటనే పారిశ్రామిక ప్రాంతంలో కుక్కల కోతుల నివారణకు కట్టడికి యుద్ధ ప్రాతి పదికన వెటర్నటి వైద్యుల సహకారంతో సమన్వయం చేసుకుంటూ కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కమిషనర్ ని కోరడం జరిగింది వారు అన్నారు. దీనిపై స్పందించిన వారు వెంటనే వాటి కట్టడి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఈస్ట్ ఏరియా కన్వీనర్ చంద్రగిరి కృష్ణకుమార్,కో కన్వీనర్ సురేష్, నాయకులు అట్లా శివకుమార్,అంబాల శంకర్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ను నిషేదిద్దాం..

- ప్రపంచాన్ని రక్షించుకుందాం
- అరుణోదయ ట్రస్టు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- జవహర్ నగర్ మేయర్ మేయర్ మేకల కావ్య

టీ మీడియా, డిసెంబర్ 23, జవహర్ నగర్ :

ప్లాస్టిక్ మహమ్మరితో ఆరోగ్య సమస్యలు పుట్టుకొస్తున్నాయి. ప్లాస్టిక్ ను నిషేదిద్దాం ప్రపంచాన్ని రక్షించుకుందామని మేయర్ మేకల కావ్య పిలపునిచ్చారు. శనివారం కార్పొరేషన్లోని అరుణోదయ ట్రస్టు ఛైర్మన్ వెంకట్రరావ

శ్రీ రాముల వారి అక్షింతలు ఊరేగింపు

టీ మీడియా, డిసెంబర్ 23, వనపర్తి బ్యూరో :

శ్రీ అయోధ్య రామ జన్మభూమి రామాలయం జనవరి 22న ప్రారంభమైతున్న సందర్భంగా అయోధ్యలో శ్రీ రామచంద్ర పరమాత్ముని దగ్గర పూజలు అందుకున్న అక్షింతలు చింతల హనుమాన్ గుడి నుండి శనివారం ఉదయం హెూమ అనంతరం ఊరేగింపుగా రామాలయం వరకు శ్రీ రాముల వారి అక్షంతలను ఊరేగించడం జరిగింది. జనవరి ఒకటి అనంతరం ప్రతి గ్రామంలో రాముల వారి అక్షింతలు ఇంటింటికి జనజాగంలో భాగంగా ఇవ్వడం జరుగుతుందని వారన్నారు. ఈ యొక్క కార్యక్రమం శనివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా సహకార అమరేందర్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు హర్షవర్ధన్, బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చురాము మాట్లాడుతూ జనవరి ఒకటవ తేదీ నుండి గడపగడపకు గ్రామ గ్రామానికి అక్షంతలు చేరే విధంగా ప్రతి మండల బజరంగ్దళ్ అధ్యక్షులు కి సూచన చేయడం జరిగింది. రాముని అక్షంతలు అయోధ్య రామాలయం 22వ తేదీ ప్రారంభించిన రోజు ప్రతి వ్యక్తి పునీతులు కావాలని అక్షంతలు వారి కుటుంబం సురక్షితంగా ఉండాలని అయోధ్య రామ మందిరం నుండి అక్షింతలు పంపించినారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, బిజెపి వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, కుమారస్వామి, దాసరాజు ప్రవీణ్, సుగురు రాములు, రాయన్న సాగర్, మహిళా బిజెపి జిల్లా అధ్యక్షురాలు కల్పన, సుమిత్రమ్మ , లక్ష్మి, కవిత బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలతో కలిసి రైతు దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే

టీ మీడియా, డిసెంబర్ 23, పెద్దపల్లి:

సుల్తానాబాద్ మండలం, సుద్దాల గ్రామంలో రైతులతో, విద్యార్థులతో కలిసి వరి పొలంలో నాటు వేసి జాతీయ రైతు దినోత్సవ వేడుకలను నిర్వహించి అన్నదాతలందరికీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సంవత్సరం పంటలు బాగా పండాలని, రైతులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవున్ని వేడుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ జెడ్పీటీసీ మినుపాల స్వరూప ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, చిలుక సతీష్, అబ్బయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, విద్యార్థులు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

ట్రినిటీ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

టీ మీడియా, డిసెంబర్ 23, పెద్దపల్లి :

ట్రినిటీ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ క్రిస్మస్తాత, దేవదూతల వేషధారణలో పాఠశాలకు హాజరై, పాఠశాలను క్రిస్మస్ పండుగ వాతావరణం ప్రతిబింబించేలా, అలంకరించడం, ఏసుక్రీస్తు నాటక ప్రదర్శన, అనేక సంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ఏసుక్రీస్తు మానవాళి సంరక్షణకు జన్మించాడని ఆయన పుట్టుకను గురించి విశేషాలు, అన్ని మతాలకు సంబంధించిన పండుగలను, జరుపుకోవడం వల్ల విద్యార్థులు మతసామరస్యం అలవర్చుకొని, జాతీయ సమైక్యతకు కృషి చేస్తారని తెలియజేస్తూ విద్యార్థులందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కోవిడ్ 19 నియంత్రణకు జాగ్రత్తలు పాటించాలి

- **జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. ప్రమోద్ కుమార్**

టీ మీడియా, డిసెంబర్ 23, పెద్దపల్లి:

కోవిడ్ 19 నియంత్రణకు ప్రజలంతా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, ప్రభుత్వ యంత్రాంగం తరపున అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి సన్నద్ధంగా ఉన్నామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్. శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పెద్దపల్లి జిల్లాలో కోవిడ్-19 నియంత్రణకు అన్ని ఏర్పాట్లు చేశామని, తగినన్ని మందులు, నిర్ధారణ కిట్లు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల యందు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల యందు ఏర్పాటు చేశామని, జిల్లా ఆరోగ్య యంత్రాంగం సంసిద్ధంగా ఉన్నదని తెలిపారు. ప్రజలు భయపడవలసిన అవసరం లేదని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జ్వరం, దగ్గు, శరీరం బలహీనంగా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉన్నవారు, కోవిడ్ అనుమానిత లక్షణాలుగా భావించి, దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సంప్రదించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. వ్యాధి నిర్ధారణ అయిన వారి యొక్క శాంపిళ్ళను జినోమ్, సిక్వెన్సి టెస్టుకు, గాంధీ ఆసుపత్రి, హైదరాబాద్ కు పంపించి, ఆ రిపోర్ట్స్ ఆధారంగా తగిన చికిత్స అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రస్తుతం పండుగల సీజన్ కావున ప్రజలు కోవిడ్-19 వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సమావేశాలకు, సమూహాలకు దూరంగా ఉండాలని, సామాజిక దూరం పాటించాలని, మాస్కులు ధరించడం, తరచూగా చేతులను సబ్బుతో కానీ శానిటైజర్ తో శుభ్రపరచుకోవాలని అన్నారు. కోవిడ్ లక్షణాలు ఉన్నవారు భౌతిక దూరం పాటిస్తూ, మాస్కులు ధరించాలని, నిర్ధారణ పరీక్ష చేయించు కోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు .

వైకుంఠ ఏకాదశి సందర్భంగా భగవద్గీత పారాయణం

టీ మీడియా, డిసెంబర్ 23, చిన్నంబావి :

చిన్నంబావి మండల కేంద్రము లోని వివేకానంద స్కూల్ లో వైకుంఠ ఏకాదశి, భగవద్గీత, జయంతి సందర్భంగా భగవద్గీత పారాయణం,గీత నాట్య ప్రదర్శన,గీత సందేశ, కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే.యం.ఆర్.ట్రస్ట్ అధినేత కొత్త కళ్యాణ్ రావు,పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవద్గీత,ను ప్రతి ఒక్కరూ చదవలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త కళ్యాణ్ రావు తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్రీలత రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్,చిన్నంబావి సర్పంచ్ రంజిత్ కుమార్,కొప్పునూర్ మాజీ సర్పంచ్ బిచుపల్లి యాదవ్,మండల యువ నాయకులు రాజ్ కుమార్ నాయుడు,పాఠశాల ప్రిన్సిపాల్ లింగస్వామి నాయుడు, తదితరులు, పాల్గొన్నారు.

ధన్వంతరి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

టీ మీడియా, డిసెంబర్ 23, చిన్నంబావి:

చిన్నంబావి మండలనికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులను గద్వాల్ జిల్లా ఐజా మండలం ఉత్తనూరు గ్రామం లో వైకుంఠ ఏకదశి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన తిరుమల్ రెడ్డి,కుమారుడు గౌతమ్ రెడ్డి,చిన్నంబావి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మందడి చిదంబర్ రెడ్డి,కొత్త కళ్యాణ్ రావు,లను ఆహ్వానించారు.గౌతమ్ రెడ్డి,ఆహ్వానం మేరకు వైకుంఠ ఏకదశి ఉత్సవాల్లో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం చిదంబర్ రెడ్డి, కొత్త కళ్యాణ్ రావు,లను ఉత్తనూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా తో ఘనం గా సన్మానించారు. నాయకులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు,సుఖ సతోషాలతో క్షేమం గా ఉండాలని ఆ భగవంతుని వెడుకున్నమని అన్నారు.ఈ కార్యక్రమంలో చిదంబర్ రెడ్డి, కొత్త కళ్యాణ్ రావు,లా తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదన్న యాదవ్,సింగిల్ విండో డైరెక్టర్ వెంకటస్వామి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, వెలగొండ మాజీ సర్పంచ్ నాగరాజు, లక్ష్మణ్ గౌడ్, పురెందర్,యువ నాయకులు ఉదయ్ కుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి,తదితరులు, పాల్గొన్నారు

దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన పీవీ నరసింహా రావు

- **వర్ధంతి సందర్భంగా ఘన నివాళి..**

టీ మీడియా,డిసెంబర్ 23, హైదరాబాద్బ్యూరో :

మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహా రావు కీర్తిని పెంచేలా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పీవీ నరసింహా రావు 19వ వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీవీ ఘాట్ వద్ద రేవంత్ రెడ్డి నివాళు లర్పించారు. పీవీ దేశానికి చేసిన సేవలు ఎంతో గొప్పవని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆయన కీర్తిని పెంచేలా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప మేధావి పీవీ అని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రశ్నార్థకంగా మారినప్పుడు సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారన్నారు.పరిపాలనలో సమూల మార్పులు తెచ్చి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి పీవీ నరసింహా రావు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భూమిని పేదవాడికి అందుబాటులోకి తీసుకొచ్చిన వ్యక్తి పీవీ. పేదలకు భూములు పంచడానికి పీవీ బలమైన పునాదులు వేశారని అన్నారు. పీవీ మన మధ్య లేకపోయినా వారి సంస్కరణలు సదా ఆచరణీయం అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పీవీ ఘాట్, జైపాల్ రెడ్డి ఘాట్లను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వీరిద్దరూ తెలంగాణకు లంకె బిందెల్లాంటి వారని రేవంత్ రెడ్డి అన్నారు.హైదరాబాద్‌లోని పీవీ ఘాట్‌లో పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. తెలంగాణ గవర్నర్ తమిళిసై, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర మంత్రులు, ఇతర నేతలు పీవీ ఘాట్‌లో నివాళులు అర్పించారు. పీవీ ఘాట్‌లో ఘన నివాళు లర్పించారు బీజేపీ నేత ఈటల రాజేందర్. పీవీ నర్సింహరావు%శా% కరీంనగర్ మట్టి బిడ్డ.. ముద్దు బిడ్డ అంటూ ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు.ఇక ఢిల్లీలో జరిగిన పీవీ నరసింహారావు 19వ వర్ధంతి కార్యక్రమాంలో పాల్గొన్న తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. ఆయనను దేశానికి ప్రధానమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో పీవీని కాంగ్రెస్ ప్రధానిని చేసిందని గుర్తు చేశారు. పీవీ వర్ధంతి సందర్భంగా పత్రికా ప్రకటనలు ఇవ్వాలని వి హనుమంతరావు ప్రభుత్వానికి సూచించారు. రాబోయే రోజుల్లో ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.పీవీ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని పీవీ ఘాట్‌లో పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. తెలంగాణ గవర్నర్ తమిళిసై, మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహా రావు కీర్తిని పెంచేలా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పీవీ నరసింహా రావు 19వ వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీవీ ఘాట్ వద్ద రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. పీవీ దేశానికి చేసిన సేవలు ఎంతో గొప్పవని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు.ఇక ఢిల్లీలో జరిగిన పీవీ నరసింహారావు 19వ వర్ధంతి కార్యక్రమాంలో పాల్గొన్న తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. ఆయనను దేశానికి ప్రధానమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో పీవీని కాంగ్రెస్ ప్రధానిని చేసిందని గుర్తు చేశారు. పీవీ వర్ధంతి సందర్భంగా పత్రికా ప్రకటనలు ఇవ్వాలని వి హనుమంతరావు ప్రభుత్వానికి సూచించారు. రాబోయే రోజుల్లో ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

ప్రతిభకు వైకల్యం అడ్డు కాకూడదు

- **ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

టీ మీడియా, డిసెంబర్ 23, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలోని ప్రజావాణి మందిరంలో వనపర్తి జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దివ్యంగులు గొప్ప మనసున్న కష్టజీవులని అన్నారు. పెండింగ్ లో ఉన్న దివ్యాంగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. ప్రభుత్వం దివ్యంగుల పెన్షన్ పెంచబోతుందని అన్నారు. వనపర్తిలో దివ్యాంగుల అసోసియేషన్ కు స్థలం కేటాయింపు చేస్తాం అని అన్నారు. వనపర్తి ప్రజా భవన్ లో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటాని తమ సమస్యల పరిష్కారం కోసం ఎవరైనా రావచ్చని స్పష్టం చేశారు.వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకల్లో మాట్లాడుతూ దివ్యాంగులు తమ నైపుణ్యంతో అన్ని రంగాలలో ప్రతిభను చాటుతున్నారని ఈ సందర్భంగా అన్నారు. వైకల్యం ప్రతిభకు అడ్డు కాకూడదని, దివ్యాంగులు సహితం నిరంతర శ్రమతో అద్భుతాలు సృష్టిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పరంగా అందుతున్న సంక్షేమ పథకాలు దివ్యాంగులకు చేరేలా అన్ని చర్యలు చేపడుతున్నామని సూచించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో దివ్యాంగుల సమస్యలపై మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని మీ సమస్యలు ఏమైనా ఉన్న తెలియజేయవచ్చని సూచించారు. దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో సమస్యలను అధిగమిస్తూ లక్ష్యాలను సాధించాలని ఈ సందర్భంగా కోరారు.అనంతరం దివ్యంగుల క్రీడాలలో విజేతలకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి తో కలిసి బహుమతులను అందజేసి వారిని అభినందనలు తెలియజేశారు. జూపల్లి వెంకట కృష్ణ అనే దివ్యంగులు తనకు చేతి చంక కర్ర లేక నడవలేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తన సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ దృష్టికి తేగా వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ డి డబ్ల్యు ఓ రామామహేశ్వర్ రెడ్డిని పిలిపించి తక్షణమే తనకు చంక కర్రలను ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయగా వెంటనే చంక కర్రలను అందజేశారు. అక్కడే ఉన్న ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ తన ఆరోగ్యం కోసం మెరుగైన చికిత్స అందేలా చూస్తామని దివ్యాంగులు వెంకట కృష్ణకు భరోసాను కల్పించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, వనపర్తి ఎంపీపీ కిచ్చా రెడ్డి, డి డబ్ల్యు ఓ రామా మహేశ్వర్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ స్టాండింగ్ కమిటీ చైర్మన్, సభ్యులు, వెంకటరమణమ్మ, రాజేంద్రప్రసాద్, డి ఆర్ డి ఓ నరసింహులు, అడిషనల్ డిఆర్డిఓ రేణుక, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశి పర్వదినాన పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు

టీ మీడియా, డిసెంబర్23, పెద్దపల్లి:

వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని, పెద్దపల్లి మండలంలోని పెద్ద కల్వల క్యాంప్ కార్యాలయంలోని శ్రీ.వెంకటేశ్వర స్వామి ఆలయంలో, సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని కోరుకుంటూ మరొకసారి ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ కానుకలను పంపిణీ చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే

టీ మీడియా, డిసెంబర్ 23, పెద్దపల్లి:

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఎంబి గార్డెన్స్ లో నిర్వహించిన క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని నిరుపేద క్రైస్తవులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే నూతన దుస్తులను పంపిణీ చేసిన పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులకు ముందస్తుగా క్రిస్టమస్ శు భాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేస్తూ, క్రైస్తవ మతానికి తెలంగాణ ప్రభుత్వం, పెద్దపల్లి శాసన సభ్యునిగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి మధు మోహన్, మండల తహశీల్దార్లు, క్రైస్తవ మత పెద్దలు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, క్రైస్తవ సోదర సోదరీమణులు మరియు తదితరులు పాల్గొన్నారు.

దేశ విద్యారంగ పరిరక్షణకై..

- **జనవరి 12న చలో పార్లమెంట్**
- **చలో పార్లమెంట్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ**
- **ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్**

టీ మీడియా, డిసెంబర్ 23, పెద్దపల్లి:

దేశంలో విద్యారంగ పరిరక్షణకు విద్యారంగాన్ని కాపాడాలని నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని అందరికీ విద్య ఉపాధి కల్పించాలని జనవరి 12న దేశవ్యాప్తంగా 16 విద్యార్థి సంఘాలను కలుపుకొని చలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ అన్నారు. జిల్లా కేంద్రంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పసివయసులోనే విద్యార్థుల పాఠ్యపుస్తకాలు మతోన్మాద భావజాలాలను జోప్పిస్తూ విద్యారంగాన్ని కాషాయకరణ చేస్తున్నారని విద్యార్థుల పాఠ్యపుస్తకాలలో జాతీయ ఉద్యమ నాయకుల చరిత్రను తొలగించి జాతీయ ఉద్యమంతో సంబంధంలేని గాడ్సే, వీడి సావర్కర్ చరిత్రలను పొందపరుస్తున్నారని, జ్యోతిష్యం వాస్తు వంటి అశాస్త్రీయ భావజాలాలని విద్యార్థుల మెదడులో ఎక్కిస్తూ మొద్దు పరుస్తున్నారని తెలిపారు. జాతీయస్థాయి పోటీ పరీక్షలను ఈ సంస్థ ఎన్ఎన్టిఏ వంటి సంస్థలను రద్దు చేయాలని జాతీయస్థాయి పోటీ పరీక్షలను ఈ సంస్థ నిర్వహించడం ద్వారా విపరీత అధికార కేంద్రీకృతమై విద్యార్థులకు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. దేశంలోని కేంద్ర విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాయాలు కల్పనకు కనీసం నిధులు కేటాయించడం లేదని నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా బహుళ జాతి కంపెనీ ప్రైవేట్ యూనివర్సిటీలను ఆహ్వానిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీలను నీరు కార్చే కుట్ర చేస్తుందన్నారు. అలాగే రాష్ట్రంలో నూతన ప్రభుత్వం విద్యార్థుల ఆకాంక్షలు నెరవేర్చాలని రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 7800 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 7800 కోట్ల రూపాయలు ఉన్నాయని సంక్షేమహాస్టల్ కు డైట్ బిల్లులు సకాలంలో ఇవ్వాలని రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీకి సరిపడా నిధులు కేటాయించాలని ప్రభుత్వ పాఠశాల మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వం విద్యార్థుల ఆకాంక్షకు అనుగుణంగా పనిచేయాలని కోరారు. గత ప్రభుత్వం మాదిరిగానే నియంత్రిత్వ పోకడలకు పోతే విద్యార్థులు సరైన రీతిలో స్పందించి తీరుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఇందుర్తి అభిలాష్, రాజు, అశోక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద మహిళకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలి

టీ మీడియా, డిసెంబర్ 23, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణానికి చెందిన యం.బాలమణి భర్త జకరయ్య, ఇందిరకాలని, వనపర్తి అను వ్యక్తి అత్యంత నిరుపేద ఎస్సీ కుటుంబానికి చెందిన మహిళ, ఈమె భర్త ఈమెను గత చాలా సంవత్సరాల క్రితమే విడిచిపెట్టాడు. ఈమెకు ముగ్గురు కూతుర్లు కలరు. ఈమె దినసరి కూలి పని చేస్తున్నది. ఈమెకు పట్టణంలోగాని, మరోచోటగాని ఎక్కడా ఇల్లుగాని, స్వంత స్థలము గాని లేదు. ఈమె తమ జీవనోపాధికి చాలా ఇబ్బందులు పడుతు తన ముగ్గురు కూతుర్లను పోషించుకోలేక సతమతమవుతున్నది. ఈమెకు ఇల్లు లేనందున గతంలో ప్రభుత్వానికి డబుల్ బెడ్రూం ఇంటికొరకు దరకాస్తు చేసుకోగా అన్ని అర్హతలు ఉన్నందున ఎంపికచేయబడ్డది. ఎంపిక జాబితాలో కూడా ఈమె పేరు వచ్చినది. కానీ చివరి క్షణంలో అట్టి డబుల్ బెడ్రూం ఇవ్వకుండా పలుకుబడి గల రాజకీయనాయకులు తమకు అనుకూలంగా వున్నవారికి డబుల్బెడ్రూం ఇంటిని ఇచ్చి ఈమెకు అన్యాయం చేశారు. కావున దయవుంచి ఈమె దీన పరిస్థితిని పరిశీలించి గతంలో ఈమె డబుల్ బెడ్రూం ఇంటికి ఎంపిక కాబడిన ఈమెకు ఇప్పుడు మంజూరు చేయగలరని జి.టి.శ్యామ్ అధ్యక్షులు మానవహక్కుల పరిరక్షణ ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా ఎమ్మెల్యే మెగా రెడ్డిని క్యాంప్ కార్యాలయంలో కలిసి కోరారు.

ఆల్ఫాన్సాలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

టీ మీడియా, డిసెంబర్ 23, రామకృష్ణాపూర్ :

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని ఆల్ఫాన్సా కాన్వెంట్ హై స్కూల్లో ముందస్తు మేరక్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం హెడ్ సిస్టర్ మాట్లాడుతూ ఆరాధ్య దైవమైన ఏసుక్రీస్తు జన్మదినాన్ని స్మరించుకుని క్రిస్మస్ పండుగ వేడుకలను పాఠశాలలో విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.అందరిని భగవంతుడు చల్లగా చూడాలని అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈవేడుకల్లో టీచర్స్, తల్లిదండ్రులు, విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

మహానందిలో ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు

టీ మీడియా, డిసెంబర్ 23, మహానంది :

సుప్రసిద్ధ మహానంది పుణ్యక్షేత్రంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని శనివారం సీతారామ కోదండ రాముల వారి ఆలయంలో ఘనంగా లక్ష పుష్పార్చన పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి ధర్మకర్తలు గంగిశెట్టి మల్లికార్జునరావు, పెను